# పాండీబజార్లో

## తమిరిశ జానకి

"ఏవండీ... ఏవండీ..." భయం భయంగా మెల్లిగా పిలుస్తూ పక్కనే నిలబడ్డ భర్త చేతిమీద గోకింది అలివేలు, పాండీ బజార్ బస్ స్టాప్‌లో.

"అబ్బా! ఫ్యాషన్ కాదుగానీ రాక్షసి గోళ్ళా నువ్వూనూ... అంతంత పొడుగు పెంచకపోతేనేం?" గోళ్ళు బాగా గుచ్చుకున్నాయి కాబోలు, మంటపుట్టి విసుక్కున్నాడు గోపాల్రావు.

"రోజూ రాత్రిళ్ళు నా గోళ్ళని ఓ అరగంటసేపు తిడుతూనే ఉంటారుగా, ఇక్కడ 'కూడా ఆ గోలేనా?... ఎంత కష్టపడి మంచి షేప్‌లో ఇంత అందంగా పెంచుకొస్తున్నానూ...".

"ఆ...ఆ... వాటి మీదున్న శ్రద్ధలో పదోవంతు వంటలో చూపించినా రోజూ నేను అర్ధాకలితో లేచే అవస్త ఉండదు" తన మాట తనకే వినపడనంత మెల్లగా సణిగాడు.

"అసలు నేనేం చెప్పబోతున్నానో ఆ సంగతి అడగరేం? నా గోళ్ళ మీద పడతారూ?"

"సరేలే... నీ వేళ్ళు నా దగ్గిరికొస్తుంటేనే భయపడి చస్తున్నవాడిని కావాలని వొచ్చి నీ గోళ్ళ మీద పడటం కూడానా!"

"అబ్బబ్బ... పడటం అంటే ఆ పడటం కాదండీ.."

"ఏ పడటమో ఏమో... ఈ బస్సెంతకీ రాక నా కాళ్ళు మటుకు పడిపోతున్నాయి"

"అసలు సంగతి వినండి... వాడు చూడండి... మనమొచ్చి ఈ బస్సు స్టాప్‌లో నిల్చున్నప్పటి నుంచి నా వంకే చూస్తున్నాడండీ..."

"ఎవడు?"

"అదిగో ఆ పిల్లి గడ్డం, మినీ లుంగీ.."

భార్య చూపించిన వైపుచూశాడు గోపాల్రావు. మోకాళ్ళపైకి మడిచికట్టిన లుంగీ, బ్రూస్‌లీ బొమ్మ ఉన్న పసుపురంగు బనీను, పిల్లిగడ్డం, బొద్దింక మీసం, ఎర్ర కళ్ళు... మీదపడి కరిచేలా ఉన్నాడు. వణుకు పుట్టింది గోపాల్రావ్‌కి... వీడితో మనకెందుకు గొడవ.. ఒళ్ళు సురక్షితంగా ఉంచుకోవడం మంచిది. అసలే బక్క ప్రాణం తనది. ఏ పుత్తూరో వెళ్ళవలసిన పరిస్థితి వొచ్చిందంటే సెలవు కూడా దొరకని వచ్చినంత పని ఆఫీసులో...

"ఆ... సరే.. ఏమంటావ్ అయితే? ఇది రోడ్డు... వాడిక్కళ్ళున్నాయి. ఎటు కావాలంటే అటు చూసే హక్కు వాడికీ ఉంది. నీకూ ఉంది... వాడు నిన్నేమన్నా అంటేమా, చేస్తేమా అడిగే హక్కు మనకుంది గానీ, రోడ్డు మీద నిలబడి ఇటు చూడకూడదూ, అటు చూడకూడదూ అని ఏ చట్టం లేదుగా.." ప్రతాపం భార్య మీద చూపించాడు.

"హు... అసలు మీతో చెప్పకోవడం నాది బుద్ధి తక్కువే.."

"ఏం చెయ్యమన్నావ్? వాడి కళ్ళకి గంతలు కట్టమన్నావా వెర్రి?.."

చిర్రెత్తుకొచ్చింది గోపాల్రావ్‌కి... అసలే బస్సుకోసం నిలబడి, నిలబడి విసుగ్గా ఉంది.

"అబ్బబ్బ! ముక్కుమీదుంటుంది మీ కోపం. మీతో చెప్పడం తప్పయిపోయింది"

"ఆ... ఆ.... నువ్వో అప్సరసవని నిన్నే చూసాడు.."

ఉడుకుమోత్తనం వొచ్చేసింది అలివేలుకి. నాకు తెల్సు... మీ మావ కూతురు అందగత్తె.. ఆ సంబంధం చేసుకోలేకపోయానే అన్న బాధ ఇంకా మిమ్మల్ని వదల్లేదు. నేను అందంగా లేనని ఈ నడిరోడ్డుమీద చెప్పి పొడవాలా?" ఏడుపుగొంతుతో చాలా మెల్లిగా అంది.

"అబ్బ ఏదో అంటే ఎందులోకో దింపుతావు.. నీతో గొప్ప చిక్కే.."

"అనండి... అనండి నాతో అన్నీ చిక్కులే కదూ పాపం మీకు?"

"ఊరుకుందూ.. నీకు పుణ్యం ఉంటుంది. బస్ స్టాప్‌లో ఏమిటి మన గిల్లి కజ్జాలు. ఎవరన్నా వినగలరు... పాడు బస్సు... ఓవర్ క్రవుడెడ్‌గా వొచ్చి డబుల్ విజిల్‌తో వెళ్ళి పోయింది. ఆగనన్నా ఆగలేదు మనకు కావాల్సిన బస్సు... ఇన్ని బస్సు లాగుతున్నాయిగానీ.." పదో నెంబరు బస్సు వొచ్చి ఆగింది ఇంతలో.

'ఎన్నప్పా? ఇంద బస్సు ఎగ్మూరు పూడుస్తుందా?" ఓ పల్లెటూరి ఆసామీ గోపాల్రావుకి దగ్గరగా వొచ్చి అడిగాడు.

"ఏమో అదెక్కడికి పూడుస్తుందో ఏమోగానీ ఇంకాస్సేపట్లో మా బస్సు రాకపోతే ముందు మా ఆవిడ నన్నిక్కడ పూడ్చేలా ఉంది..." గొణిగాడు గోపాల్రావ్ నీరసంగా.

"ఎన్నప్పా? ఏం చెప్తివి? నాకు చెవిలో పడలేదు..."

మాట్లాడలేదు గోపాల్రావు నీ చెవిలో పడకపోవడమే మంచిదనుకుంటూ కండక్టర్ విజిల్ వేశాక బస్సు దగ్గరికి పరిగెత్తాడు పల్లెటూరి ఆసామీ కంగారుగా చెయ్యి ఊపుతూ ఆపమంటూ.

"రాహుకాలం ముహూర్తం నీ పాతిటి వరవరకుం బస్సు నిక్కుమా?" (రాహుకాలం ముహూర్తం చూసుకుని నువ్వొచ్చేవరకు బస్సు ఆగుతుందా?) రైట్... కోపం... విసుగూ.. చిరాకూ అన్నీ ఆ ఒక్క రైట్... అన్న ముక్కలో మహోపదునుగా చూపించాడు కండక్టర్. బాణంలా దూసుకుపోయింది బస్సు నిండిపోయిన జనంతో. ఆ బస్సునీ, కండక్టర్నీ, వాడి అబ్బనీ, తాతనీ తనకొచ్చిన భాషలో తన శాయశక్తులా తిట్టుకుంటూ వెనక్కి వొచ్చి నిలబడ్డాడు పల్లెటూరి ఆసామి.

ఇంకా ఇంకా బస్ స్టాప్‌లో జనం వొచ్చి చేరుతూనే ఉన్నారు. వొచ్చే బస్సులు వోవర్ క్రౌడెడ్‌గా వస్తూనే ఉన్నాయి.

'ఏవండీ.." సుమతి పిలిచింది వాళ్ళాయన్ని.

"ఏమిటి?"

'అలా చూడండి.. రిడక్షన్ సేల్‌టండీ.. ఎంత బావున్నాయో చీరెలు వెనకగా ఉన్న చీరల షాప్ చూపించింది.

"ఆ ... ఆ.. చీరలు బానే ఉంటాయి.. వాడిచ్చే బిల్లే బావుండదు.." జవాబిచ్చాడు రాజారావు.

అదేమీ పట్టించుకోనట్టే అడిగింది సుమతి "వెళ్ళి చూద్దామా.. నచ్చితేనే.."

"సరిపోయింది...." అర్ధాంగుల ఆర్థిక సూత్రాల్లో కవనశర్మ గారు చెప్పినట్టు కందిపప్పుతో మొదలుపెట్టి కంచిపట్టుచీరదాకా వెళ్ళిపోతుంది మీ ఆడవాళ్ళ షాపింగ్, ఎంతసేపూ ఆ వేలాడగట్టిన చీరల మీద తప్ప వెయిట్ లేని మొగుడి జేబు మీద ఉండదుకదా నీ ధ్యాస.."

"హు... ముచ్చటగా మీ చేత్తో మీరో చీరకొని పెడతారేమో, అనుకుంటానెప్పుడూ... అబ్బే నా కంత అదృష్టం కూడానా?..." తెల్లబోయాడు రాజారావు..

"ఏదో ఒక వంకన రెండు నెలలకో చీర

"చాల్లేవయ్యా! ఈ జన్మలో నువ్వు మెడ్రాస్ వచ్చింది ఇదే మొదటిసారి. దీన్నెక్కడో చూశాట్ట చూశాడు... ఇదివరకు మనూళ్ళో అడుక్కునేదేమో? ఒక మెట్టు పైకొచ్చి ఇప్పుడు మెడ్రాస్ వచ్చిఅడుక్కుంటోందేమో?"

కొనుక్కుంటూనే ఉన్నావు. ఇంటికి మూటలవాడొచ్చాడు.. తెగ మొహమాట పెట్టేశాడు. కాదన్లేక ఈ చీర తీసుకున్నాను. వాయిదాల పద్ధతినే కదా డబ్బు ఇచ్చేది కష్టం ఉండదులే అని తీసేసుకున్నాను అంటూనో పక్కింటావిడతో పర్చేజెస్ కెళ్ళాను. ఆవిడ తీసుకుంటుంటే ఉండబట్టలేక నేనూ ఓ చీర తీసుకున్నాను అంటూనో, ఫలానా చోట ఎగ్జిబిషన్ వేసూ ఎదురింటావిడా వెళ్ళాం ఈ చీర తీసుకున్నాను అంటూనో, రెండు నెలలకో చీర కొంటూనే ఉన్నావు. నన్ను అప్పుల్లో ముంచుతూనే ఉన్నావూ... ఇంక.. నా చేత్తో నేను కొనివ్వడం అన్నది కూడా ఇంకా మిగిలిందేమిటి నా కెసరు పెట్టడానికి?.."

"ఇంటిదగ్గిరా నీతి బోధలే నడి రోడ్డుమీదా నీతి బోధలేనా? అసలు మీతో బజారుకి రావటం నాదే బుద్ధి తక్కువ"

"నాతో రావడం నీది బుద్ధి తక్కువో నీతో రావడం నాది బుద్ధి తక్కువో ఇంటి కెళ్ళి తీరిగ్గా ఆలోచించుకుందాంగానీ.. మన బస్సొచ్చేసింది... నడు.. నడు..





"అక్కా... అక్కా..ఆ చెక్క బొమ్మలు బావున్నాయి. ఎంతో అడుగక్కా... ఒకటో రెండో పట్టి కెళ్తాను ఊరికి,," కాలేజికి పది రోజులు సెలవులొస్తే అక్కా వాళ్ళింటికొచ్చింది నిర్మల. చెక్క బొమ్మల తోపు డు బండీ తాము నిల్చున్న చోటకి రాగానే, తమిళంలో ఈ బొమ్మెంత, ఆ బొమ్మెంత అంటూ ధరలు అడగడం మొదలెట్టింది అనసూయ.

"ఇది బావుంది... ఎంతో అడుగక్కా.."

"పది రూపాయిల్లే.."

"ఏడవలేకపోయాడు... మోసం, దగా... మూడు రూపాయిల బొమ్మని పది రూపాయలంటున్నాడా?... ఇలా ఓ నాల్రోజులు బొమ్మలమ్మి అలా ఓ మేడ కట్టేద్దామను కుంటున్నట్టున్నాడు... అందుకే అరవ్వాళ్ళంటేనే నాకు మంట.. మరీ మోసం చేసేస్తారు..."

"అబ్బబ్బ! ఊరుకోవే.. తెలుగు అర్థం అయినా అవుతుంది.."

"అఘోరించాడు.. వీబూది మొహం వాడూనూ.. మన ప్యూర్ తెలుగువాడికేం అర్థం అవుతుంది.."

"నేమ తెలుగువాడినే తల్లీ! నా భార్య కుమారుడూ కుమార్తె గూడూరులో ఉన్నారు. మా స్వగ్రామం గూడూరు.."

కీచుమంటూ అక్క చెయ్యిపుచ్చుకుని దాదాపు ఈడ్చుకెళ్ళిపోయి కదలబోతున్న బస్సులో దూరింది నిర్మల.

"ఇదేమిటే?... ఈ బస్సు కాదు మనం వెళ్ళాల్సింది.. ఇది మన ఇంటి దాకా వెళ్ళదు... ఇందులో వెళ్తే అయోధ్యా మండపంలో దిగి అక్కడి నించి మళ్ళీ ఇంకో బస్సులో వెళ్ళాలి ఇంటికి.."

గోలపెడుతూ చెల్లెలి చేతిలోంచి తనచేతిని లాక్కోలేక తప్పనిసరిగా బస్సెక్కింది అనసూయ.

"అయోధ్యా మండపమే కాదు అడవిలో దిగమన్నా దిగుతాను. ఇంకొక్కక్షణం అక్కడుంటే వాడా చెక్క బొమ్మల్తో నా నెత్తి చితక్కొట్టినా చితక్కొడతాడు...

నీకూ నీ మెడ్రాస్‌కీ ఓ దండంతల్లీ... వాడసలా బొమ్మలేవో ఆ గూడూర్లో అమ్మకోక, ఈ మెడ్రాసెందుకొచ్చినట్టు?..."

"చూశావుటోయ్ శంకరం... బస్సు ఇక్కడ నిలబడినంతసేపూ వాళ్ళు నిమ్మకి నీరెత్తినట్టు నిలబడ్డారు.. బస్సు కదిలిపోయాక పరిగెత్తికెళ్ళి కదిలిపోతున్న దాంట్లో ఎలా ఎక్కేశారో! మొగవాళ్ళని మించిపోతున్నారోయ్.. మనదేశంలో ఆడవాళ్ళు ఇంత ఫార్‌వర్డ్ ఎప్పటి నుంచీ అయ్యారంటావ్?" ఆరడగుల భారీ శరీరంగల ఆ శాల్తీ పేరు సుబ్బారాయుడు. స్వంత ఊళ్లో ఆయన చాలా పలుకుబడి పేరూగల పెద్ద మనిషి ఊళ్ళో అంతా ఆయన్ని రాయుడు గారంటారు. పేరేకాదు.. ఆయన గుండె కూడా ఒక రాయన్నది అది వేరే విషయం..

రాయుడుగారి ప్రశ్నకి, అరక్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా టక్కున జవాబిచ్చాడు శంకరం. బహుశా జ్యోతిలక్ష్మి టైమునించీ అనుకుంటానండీ..."

"నీ బట్టతల మీద జుట్టు మొలవ... నువ్వు నోరు విప్పితే జ్యోతిలక్ష్మి, జయమాలిని తప్ప మరో మాట లేదేమిటయ్యా?..."

"ఉందండీ.."

"ఏమిటదీ?"

"సిలుకు స్మిత.." మెలికలు తిరిగిపోయాడు మురిసిపోతూ.

"నీ కులుకు బంగారంగానూ.. ఎలా తీసికెళ్ళినవాడిని అలా తీసుకొచ్చి మళ్ళీ అప్పగిస్తానని మీ ఆవిడకి మాటిచ్చాను. నువ్వు నామాట నిలబెట్టేలా లేవు. బోలెడు డబ్బుతో పనిమీద ఒక్కడినే రావాల్సి వచ్చిందని తోడుగా ఉంటావని నిన్నూ తీసుకొచ్చాను మెడ్రాస్.."

"పోదురూ బడాయి.. తెల్సినవాళ్ళ కాళ్ళో, గడ్డాలో పట్టుకుని రెండుమూడు షూటింగులైనా చూపించకపోతారా అన్న ఆశతో మీరు రమ్మనగానే మీతో మెడ్రాస్‌వచ్చాను."

"ఊ.. చూపించకపోతే నువ్వూ ఈ ఊర్నించి కదలవు... నన్నూ కదలనివ్వవనుకుంటాను.. సరే చూద్దాం... మన వాళ్ళ సినిమాలో రేపు పండరీబాయిదో, ఎస్.వరలక్ష్మిదో షూటింగ్ ఉంది... తీసికెళ్తాన్లే...

"మహాప్రభో.. అంతకంటే.. మనూరికి టిక్కెట్టు కొని నన్నిప్పుడేదైనా బండి ఎక్కించేస్తే... వెళ్ళి మా ఆవిడవే చూసుకుంటాను..."

"అదేమిటోయ్! అలా అంటావు? వాళ్ళెంత గొప్ప యాక్టర్లు... ఎంత గొప్పగా యాక్టు చేస్తారు!..."

"అయ్యా యాక్షన్‌తో మనకేం పనండీ?... తెల్లారిలేస్తే ఇంట్లో మా ఆవిడా చేస్తూ ఉంటుంది కావల్సినంత యాక్షన్... ఎల్లుండిదాకా ఆగుదాం లెండి.. ఎల్లుండి మన వాళ్ళ సినిమాలోనే సిలుకుదుందిట షూటింగ్..."

"వివరాలు సేకరించి పెట్టుకున్నావన్నమాట.. ఇంకనేం..."

"దర్మం, కుదు, సామి.. ఒరు కాలణా ఆవదు (ఒక పావలా అయినా) దర్మం కుడుసామీ" వీళ్ళకి దగ్గరగా వచ్చింది ఓ అడుక్కునే అమ్మాయి.

"మినిమమ్ ఎంత ధర్మం చెయ్యాలో కూడా అదే చెప్తోంది. బావుంది" ఒళ్ళు మండుకొచ్చింది సుబ్బారాయుడికి.

"బావుంది" అన్న మాట ఒక్కటే శంకరం చెవులపడింది.

"మరే.. బావుంది కదండీ పిల్ల... ఇంత అందంగా ఉండి పాపం అడుక్కుంటోందేమిటో?" వాపోయాడు జాలిగా.

పళ్ళు నూరుతూ చూశాడు సుబ్బారాయుడు.. అది పట్టించుకుంటేగా శంకరం. అయ్యా ఈ అమ్మాయి నెక్కడో చూసినట్టుందండీ నాకు.. సందేహం వెలిబుచ్చాడు.

"చాల్లేవయ్యా! నీ జన్మలో నువ్వు మెడ్రాసొచ్చింది ఇదే మొదటిసారి.. దీన్నెక్కడో చూశాట్ట చూశాడు. ఇది వరకు మనూళ్లో అడుక్కునేదేమో? అందులో ప్రమోషనొచ్చి, ఓ మెట్టు పైకొచ్చి ఇప్పుడు మెడ్రాసొచ్చి అడుక్కుంటోందేమో?"

"అబ్బ, వేళాకోళం కాదండీ.."






ప్రేమ

పెళ్ళిరోజున ఓ ఇంగ్లీష్ సినిమాకి వెళ్ళొచ్చాక భార్య తన భర్తతో "ఆ సినిమాలో హీరోలా మీరు నన్నెందుకు ప్రేమించరండీ?" అంది గోముగా.

"నీకేమన్నా పిచ్చా? అలా ప్రేమించినందుకు అతడికి వాళ్ళెంత డబ్బిస్తారో తెలుసా?" అన్నాడు కోపంగా.

— జోకర్ (హైదరాబాద్)

"లేకపోతే ఏమిటయ్యా.. మెడ్రాసొచ్చి మతి పోగొట్టుకుంటున్నావు!"

"ఆ వచ్చింది.. వచ్చింది.."

"మన బస్సా?..."

కాదు జ్ఞాపకం వచ్చిందంటున్నాను.. ఆ మధ్య ఏడాదికిందట చూసిన ఓ సినిమాలో.. హీరో హీరోయిన్లు పార్కులో కూర్చుని కబుర్లకంటే ఎక్కువగా వేరుసెనక్కాయలు ఒల్చుకు తినడం చూపించిన సీన్లో దూరంగా లాంగ్ షాట్‌లో ఒక అమ్మాయి అడుక్కుంటూ వెళ్ళినట్టు ఓ క్షణం చూపిస్తారు. ఆ అమ్మాయి ఈ అమ్మాయే అనిపిస్తోంది నాకు.. బ్రహ్మాండంగా వేసింది ఆ పాత్ర..." తన్మయంగా చూశాడా అమ్మాయివైపు శంకరం.

"ఔను... ఆ పాత్ర వేశాక దానిమీద మోజు పెరిగి ఇలా ఈ రోడ్లమీద తిరుగుతోంది ఈ పాత్ర పుచ్చుకుని.." అమ్మాయిచేతిలో సత్తుగిన్నె వంక చూపించాడు సుబ్బారాయుడు.

"ఏడాది క్రిందట చూసిన సినిమాలో దూరంగా లాంగ్‌షాట్‌లో ఓ క్షణం చూశాట్ట... ఇపుడిక్కడ గుర్తుపట్టేశాడామ్మాయిని... పూర్తిగా మతిపోయింది నీకు శంకరం... ఇపుడీ స్థితిలో నిన్ను వెనక్కి తీసికెళ్ళడం కూడా ఎందుకు? ఏకంగా ఇక్కడ కీల్పాక్‌లో చేర్పించేసి ఊరెళ్ళి మీ ఆవిడను పంపిస్తాను.."

'ఏమిటో మీ కంతా వేళాకోళమే. మీరు పేరు పలుకుబడి కొద్దోగొప్పో కలవారు... పెద్దవారు.. పెద్ద తారల్తో మీకు పరిచయాలు ఉంటాయి. మీ స్టేటస్‌కి తగ్గట్టు... నేనేదో చిన్నవాడిని.. నా స్టేటస్‌కి తగ్గట్టు... కాస్తో కూస్తో పరిచయాలు చేసుకోవాలని.."

"ఏమిటీ నీ స్టేటస్ అడుక్కోడమా?" మధ్యలోనే



## పేరు

"నేను సరిగ్గా రచనలు చేయలేనని తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందిరా!" అన్నాడు రేవంత్ తన స్నేహితుడితో —

"అయితే రాయడం మానేసావన్నమాట" అడిగాడు స్నేహితుడు.

"ఎలా మానేయమంటావ్! అప్పటికే నాకు బోల్డంత పేరు వచ్చేసింది!" అన్నాడు రేవంత్.

— జోకర్ (హైదరాబాద్)

గయ్యిమన్నాడు సుబ్బారాయుడు.

"అదుగో అటు చూడండి.."

"మళ్ళీ ఏమొచ్చింది?"

"ఆ పిల్లిగడ్డం మినీ లుంగీగారు.. మొన్న రాత్రి మనమాళ్ళో మనం చూసిన సినిమాలో విలన్‌గారి వెనకాల రౌడీగ్యాంగులో ఒక రౌడీలా లేడూ?"

'శంకరం.. నీకు పైత్యం తలకే కాదు. కళ్ళల్లోకి కూడా పాకిపోయినట్టుంది. ఇహ లాభం లేదు.. బస్సు కోసం ఇలాగే నిల్చుంటే ఈ లోపల నీ పైత్యం నాక్కూడా అంటించినా అంటిస్తావు. ఏ ఆటోనో చేసుకుని పోవడం మంచిది.."

అయ్యయ్యో తొందరపడకండి... ఇంత మంచి ఛాన్సు మళ్ళీ దొరుకుతుందా నాకు? ఆ రౌడీ గారితో పరిచయం చేసుకుని ఒక్క రెండు ముక్కలైనా మాట్లాడి నా జన్మ తరింపచేసుకోనివ్వండి" ముందుకి నడిచా డు శంకరం.

"ఇదెక్కడి ప్రారబ్దం నాకు? శంకరం.. ఈ లోపల మన బస్సు వచ్చి వెళ్ళిపోతుంది"

"పోనివ్వండి. ఒకబస్సుపోతే కొంచెం సేపట్లో ఇంకో బస్సు వస్తుంది. ఈ రౌడీ గారు వెళ్ళిపోతే మళ్ళీ ఇంకో రౌడీ గారు దొరకద్దూ నాకు?"

వెళ్తూనే రౌడీగారికి భక్తి పూర్వకంగా నమస్కరించాడు శంకరం.

రౌడీలకు రౌడీల్లో విలన్ వెనక గ్యాంగులో మీరూ ఉన్నారు కదండీ.. అతి శ్రద్ధా భయభక్తుల్తో వినయంగా అడిగాడు. శంకరం అన్న మాటల్లో రౌడీ అన్నమాట 'తప్ప మరేమీ అర్థం కాలేదు వాడికి. వాడో మళయాళీ..

రౌడీలకు రౌడీ.. సినిమా.. విలన్ గ్యాంగ్ అంటూ ఈ సారి ఒక్కొక్క మాటా విడదీసి అంకెలు అప్పచెప్పినట్టు చెప్పాడు శంకరం.

మీసం దువ్వుకుంటూ నవ్వాడు మళయాళీ.

పొంగిపోయాడు శంకరం. చెయ్యి ముందుకి చాచాడు. షేక్ హ్యాండ్ ఇచ్చాడు వాడు. ఆ తర్వాత మెల్లిగా శంకరం భుజమ్మీద చెయ్యి కూడా వేశాడు. నాగేశ్వరరావో, శోభన్ బాబో తన భుజంమీద చెయ్యి వేసినంతగా ఆనందంతో సంబరపడి పోయాడు శంకరం.

"మీ పరిచయ భాగ్యం కలిగినందుకు నా కెంత సంతోషంగా ఉందో తెల్సాండి?"

సంతోషం అన్న మాట అర్థం అయినట్టుంది వాడికి. మళ్ళీ చిద్విలాసంగా నవ్వోటి పారేశాడు. మీసాల సందులోంచి వీడెవ్వడో వెర్రి బాగుల, సినిమా పైత్యం, తెలుగు వాడన్నది కూడా బాగా అర్థమైపోయింది వాడికి.

"బస్సు.." అన్నాడు వాడు శంకరంతో, అపుడే వచ్చి ఆగిన పదకొండో నెంబరు బస్సు చూపిస్తూ.

అబ్బా నోరు విప్పి తనతో మాట్లాడదు. అంతే చాలన్నట్టు సంతోషంతో మెలికలు తిరిగిపోతూ "ఆ... మరే... బస్సు.. బస్సు" అన్నాడు శంకరం మాటలు నేర్చుకుంటున్నట్టు. వెళ్ళొస్తానన్నట్టు చెయ్యి ఊపుతూ జనం లోంచి తోసుకుంటూ బస్సెక్కేశాడు వాడు. బస్సు వంకే చూస్తూ చెయ్యి ఊపుతూ పెదవులు మీద నవ్వు చెరగనీయకుండా మళ్ళీ యథాస్థానానికి వచ్చా డు శంకరం.

"అయిందా అవతల రౌడీగారితో పరిచయ భాగ్యం ఇవతల మన బస్సు రావడం వెళ్ళడం కూడా అయిపోయింది" కస్సుమన్నాడు సుబ్బారాయుడు.

"పోనివ్వండి.. ఇంకో పావుగంట కాదు అరగంట కాదు జీవితమంతా ఇలా బస్సు కోసం నిల్చోమన్నా నిల్చుంటాను.. అంత ఆనందంగా ఉంది నాకిపుడు.." కలల్లో తేలిపోతున్నట్టున్నాయి శంకరం కళ్ళు.

"చాల్లే ఆపు పైత్యం తలకెక్కి కవిత్వాలు కూడానూ... ఇంటి కెళ్ళాక నిమ్మకాయ రసంతో బాగా మర్దన చేయించుకో. ఔనుగానీ రేపొద్దున్న మనల్ని కలవమని ఆ డీలర్ ఒక అడ్రస్ ఇచ్చాడు కదా.. ఆ కాగితం నా దగ్గర ఉందా నీ దగ్గర ఉందా"

"నా దగ్గరే ఉందండి... నా పర్సులో పెట్టాను" అంటూ అప్రయత్నంగా పర్సు కోసం జేబు తడుముకున్న శంకరం ఉలిక్కిపడ్డాడు. జేబులో పర్సు లేదు... నాలిక తడారిపోయినట్టయింది. గొంతులోంచి మాట వెంటనే పెగల్లేదు. గుండె భలే స్పీడుగా కొట్టుకుంటోంది. డబ్బు చాలా ఉంది ఆ పర్సులో. వెళ్ళాక వెళ్ళాక మద్రాస్ వెళ్తున్నారు. నాకో మంచి పట్టుచీర కొని పట్టుకురండి" అంటూ పక్కింటావిడ దగ్గర డబ్బు అప్పు తీసుకుని మరీ ఇచ్చి పంపించింది కట్టుకున్న ఇల్లాలు. పట్టుచీర కాదు కదా ప్లాస్టిక్ బొమ్మైనా కొడుక్కి కొని పట్టుకెళ్ళేందుకు కూడా డబ్బుల్లేకుండా మొత్తం డబ్బు గోవిందా!..

"అయ్యో! గోవిందా.. సర్వం గోవిందా.. నా పర్సు పోయింది.."

ఏడుపొక్కటే తక్కువ శంకరంలో.

'ఇందాకటి వరకూ ఉందండీ.. ఇప్పుడు లేదు.."

"మీ రౌడీగారు తిరుమంగళం పాడేశారన్నమాట. శుభం.. ఇట్నుంచి తిన్నగా మన ఊరువెళ్ళకుండా ముందు తిరుపతి వెళ్దాం. తిరుక్షవరం చేయించుకుందువుగాని డబ్బులు నేనిస్తాలే."

*




